# మిడ్‌నైట్ గెస్ట్

అమావాస్య చీకటి. సమయం రాత్రి పన్నెండు గంటలు. అలసి సొలసిన ప్రాణులు ఆదమరిచి నిద్రిస్తున్న వేళ. విఘాతంగా వాన దేవుడు ప్రళయం సృష్టిస్తున్నాడన్నట్లు భోరున కుంభవర్షం. ఫెళ ఫెళ లార్భాటాలతో, ఉరుములతో వాన అంతకంతకు అధికమవుతుంది. ఉదయం నుండి ప్రశాంతంగా వున్న వాతావరణం ఒక్కసారే మారిపోయింది ప్రకృతి ధర్మాన్ని సూచిస్తూ...

గదిలో బెడ్‌పై నిద్రపట్టక అటు ఇటు దొర్లుతుంది కామాక్షి. అంతుపట్టని ఆలోచనలు జోరీల్లాగ ముసురుతుంటే, తీరని వాంఛలేమో తెగ వేధిస్తుంటే విరాకెత్తి పోయిందామెకు. అంతరంగ కడలిలో ఎగిసి పడుతున్న ఆశల కెరటాలు. అంతులేని మానసిక వ్యధకు శిలగా మారిన మనసు, తృష్ణ కోసం తపిస్తున్న వయసు. తల్లి కావాలనే తపన ప్రతి తరుణికి సహజం. మరి తనకు నెలకో పదిరోజులైన ఇంటిపట్టు నుండని భర్తను, అలాంటి భర్తను తనకు కట్టబెట్టిన తల్లిదండ్రులను శపించింది ఆ తరుణంలో. అతను తాళి కట్టింది 'మని'కే గాని మనసున్న మగువకు కాదు. అతను తనతో పంచుకున్న రాత్రులు తలచుకొంటే మనసు మూగగా రోధిస్తుంది. పెళ్లి అయిన మూడు సం.లు అయినా తను తల్లిగాక పోవడానికి కారణమైన బిజినెస్ మైండ్ భర్తపై కసి, క్రోధం ఉమ్మడిగా పెల్లుబికాయి. ఎటు తోచక లేచి గదిలో పచార్లు వేయడం మొదలెట్టింది. అలా రెండుసార్లు అటు ఇటు తిరిగిందో లేదో ఎదురుగా బెడ్ రూం కిటికీ పక్కన ఏదో కదులుతున్న ఆకారంపై దృష్టి పడింది. ఇంత రాత్రివేళ ఎవరు, మరోసారి పరిశీలనగా చూసింది. ఎవరో వ్యక్తి వర్షం బాధ తట్టుకోలేక ఇబ్బంది పడుతున్నాడు. క్షణం సేపు ఆలోచించింది తలుపు తీద్దామా వద్దాని. ఆపదలో వున్నవారికి ఆశ్రయమివ్వడంలో తప్పేమి లేదని మనసు ఒప్పుకున్నాక బయటి లైటు వేసి తలుపు తీసింది.

ఆ వ్యక్తిని చూసి ఖిన్నురాలైంది కామాక్షి అతను మోహన్, డిగ్రీలో తన క్లాస్‌మేట్.

"కామాక్షి మీరా" ఆశ్చర్యంగా అడిగాడు మోహన్.

"అవును నేనే. ముందు లోనికి రా వర్షంలో తడుస్తున్నావు" అంది కామాక్షి.

"ఆకస్మికంగా చిక్కుకుపోయిన తనకు ఆశ్రయం లభించడంతో ఆనందంతో లోనికొచ్చి బట్టలు మార్చుకున్నాడు. ఆ తర్వాత ఇద్దరు అరగంట సేపు కబుర్లలో పడ్డారు. ఫ్రెండ్ మ్యారేజ్ కని వచ్చిన మోహన్ ఇలా తనింటికి రావడం అదృష్టంగా భావించింది కామాక్షి. మోహన్‌కి పెళ్ళి అయిందని ఒక పాప, బాబు వున్నారని స్టేట్ బ్యాంకులో ఉద్యోగమని తెలుసుకుంది కామాక్షి. ఆమె గురించి కూడా అనేక విషయాలు అడిగి తెలుసుకున్నాడు మోహన్.

ముఖ్యంగా ఆమె తల్లి కావాలని తపన పడుతున్నట్టు.

"కామాక్షి గారు నాకు నిద్ర వస్తుందండి" ఆవులింత తీస్తూ అన్నాడు మోహన్.

"అలాగే అదిగో మీ గది అని చూపించింది కామాక్షి సరిగ్గా తన బెడ్ రూంకు ఎదురుగా వున్న గదివేపు.

"ఓ.కె. గుడ్ నైట్" అంటూ గదిలోకెళ్ళి బెడ్‌పై మేను వాల్చాడు.

"గుడ్ నైట్" అంటూ తన గదిలోకొచ్చింది కామాక్షి. పడుకున్నదన్న మాటేగాని నిద్ర ఎంత మాత్రం రావటం లేదు. బయట జోరు వాన, హోరుగాలి తగ్గలేదు. కామాక్షిలో కోరిక మరొక్కసారి రగిలింది. తన వాంఛ తీరడం కోసం ఇదే అదునైన తరుణం. మోహన్ మరెవరో కాదు తనకు పరిచయమున్న మంచి మనసుగల వ్యక్తి. అతని సాంగత్యం కోసం తహ తహ లాడింది తనువు. శరీరం నీతి అనే ఒడ్డు దాటుతుంటే మనసు అడ్డు చెప్పడానికి సాహసించలేకపోయింది. డ్రస్ చేంజి వేసుకొని అడుగులో అడుగేసుకుంటూ అతని గదిలోకి ప్రవేశించింది.

డోరు కిర్రుమన్న శబ్దానికి అప్పుడే నిద్రలోకి జారుకొంటున్న మోహన్ కొద్దిగా కళ్ళు తెరిచాడు. ఎదురుగా కామాక్షి తెల్లని నైటీలో అజంతా శిల్పం జీవం పోసుకొని ప్లేస్ మార్చిందా అన్న భ్రాంతి. ఉల్లి పొరలాంటి అతి పలుచనైన నైటి ఆమె ప్రతి అవయవం స్పష్టంగా కన్పిస్తుంది. ట్యూబ్‌లైట్ కాంతిలో అరమోడ్పు కన్నులతోనే ఆమె ప్రతి అందాన్ని ఆస్వాదించసాగాడు

... వెన్నెల సెలయేళ్లలాంటి కళ్లు... మంచు బిందువులతో తడిసిన గులాబి రేకుల్లాంటి చెక్కిల్లు... దొండపండులాంటి పెదాలు... శంఖం లాంటి కంఠం... మగసిరి సవాలు వేసే వక్షసంపద లోన బ్రా కూడ వేసుకోలేదేమో ఫ్రీగా ఉఛ్వాస విశ్వాసాలకు ఎగిసిపడుతున్నాయి. ఆరెంటి మధ్య సన్నటి రేఖ సముద్రపు అంచులాంటి పొట్ట మీదుగా వెళ్లి ఎక్కడో అదృశ్యమైంది. వచ్చి అతని పక్కన పడుకుంది కామాక్షి. అయినా ఏమి ఎరుగునట్లు నిద్ర నటించాడు మోహన్.



ంగారకథ

ొరువ తీసుకొని ఆమె తన ఎడమ కాలిని తనిపై వేసేసరికి ఇటు తిరిగి చూసాడు. మల్లె వ్వులాంటి పరుపుపై మందారంల పడుకొన్న మెని చూసేసరికి నరాలు జివ్వుమన్నాయి.

"మోహన్" పిలిచింది కామాక్షి అర్థింగా.

"ఆమె పెదాలపై తన పెదాలు కలుపడమే తని జవాబైంది. అతని మెడ చుట్టు చేతులేసి ల్లుకుందామె. స్పాంజిల్లా ఉత్తుంగ వక్షోజాలు తని ఎదకు హత్తుకుపోయేసరికి నరాలలోని రక్తం నైంటి స్పీడందుకుంది. క్షణకాలంలో నైటి హుక్స్ తొలగిపోయాయి. అతను అప్పుడు పుట్టిన బాబులా మారాడు.



కోరిక... వర్షం... చలి... ఏకాంతం... ఆరాటం...

పెదాలు కసిగా నలుగుతున్నాయి. కొండలో మల్లో మెల్లమెల్లిగా కదిలాడే గ్లేసియర్‌లా అతని వేళ్ళు ఆమె నడుం నాజూకు తనాల నుండి జారి ఎబ్డామెన్ మీదకు కదిలాయి. మృదు మంజుల వీణానాద తరంగాలు అలవోకగా స్పృశించినట్లు ఫీలయి తన్మయత్వంతో పాటు తపన, తృష్ణ, మరింత పెరిగాయి ఆమెలో. అతనిలో పౌరుషం పడగ విప్పింది. ఆమెలో కోర్కెల అగ్నిపర్వతం ఫటాపంచలైంది.

నాలుగు కాళ్ళు సంకెళ్ళుగా జత కలిసి, తుమ్మెద వాలి మకరందం గ్రోలని కుసుమం లాంటి ఆమెలో అతను స్వర్గ సుఖాలని అందుకోసాగాడు.

పూపొత్తిళ్లను మించిన ఆమె సుతి మెత్తని మేని వత్తిడి అతన్ని వున్మత్తుని చేస్తుంటే అంతకంతకు విజృంభించసాగాడు. ఆనంద సాగరంలో తేలియాడుతు అతనికి మరింతగ సహకరిస్తుంది ఆమె. ఇరువురి తనువుల నుండి స్వేదం లావాలా ప్రవహిస్తుంది. పెదవుల చుంబనం తనువుల సంగమంతో పోటీపడి, హోరాహోరా పోరుసల్పి తడిసి ముద్దయిన శరీరాలు పక్కకు ఒరిగాయి తృప్తితో.

● ● ● ● ● ● ●

ఉదయపు సూర్యుని నులి వెచ్చని కిరణాలు చెక్కిల్లకు సోకగానే బద్ధకంగా ఒళ్లు విరుస్తూ లేచి పక్కకు చూసిన కామాక్షి క్షణం సేపు నివ్వెర పోయింది. మోహన్ ఎక్కడికెళ్లాడు. ఎదురుగా టేబుపై రెప రెపలాడుతూ ఉత్తరం కన్పించింది.

"డియర్ కామాక్షిగారు,

మీరు అర్థరాత్రి ఇచ్చిన ఆశ్రయానికి కృతజ్ఞతలు. తల్లి కావాలని కోరుకోవడం సహజమే అయినా, తప్పు చేయడం మాత్రం నేరం. మీరు రాత్రి చేసిన తప్పుకు ఫలితం కూడా లభించదు. ఎందుకంటే నాకు సంవత్సరం క్రితమే ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ అయ్యింది. అలాగని నన్ను అవకాశవాదిగా అనుకోకండి. వలచి వచ్చిన వనితను తిరస్కరించకూడదు. అదే నేను చేసాను. ముప్పింవే వాడైన, మనసిచ్చిన వాడైన మగడే నండి. మీ వారిని మీ వైపు మార్చుకోండి. అతనితో సాంగత్యమే మీకు న్యాయసమ్మతం శ్రీ తలమకుంటే సాధించనిది లేదు ప్రయత్నించండి. మీ మనసు నొప్పిస్తే క్షమించగలరని కోరుకుంటూ సెలవ్."

మీ
మిడ్‌నైట్ గెస్ట్

ఉత్తరం చదివిన కామాక్షికి జ్ఞానోదయమైంది.

## మాధురి కలల రాజు ఎవరు?



'అందరు ఆడపిల్లల్లా మీరు ఏ రాజకుమారుడి కోసమైనా కలలు గంటున్నారా' అని మాధురీ దీక్షిత్‌ని ప్రశ్నించినప్పుడు.

"అవును నేను అందరి లాంటి ఆడపిల్లనే! నేను కలలు గంటాను. నా కలలు రేరాజు ఎవరో తెలుసా? కెనిరోజర్స్ మరియు గ్రేగర్ పెక్‌ల రూపురేఖలతో పోలి వుంటాడు" అని చెప్పిందట మాధురి.

అన్వేషి